జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం 18, మార్చి, 2026 | 11 పేజీలు

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఈ



కరీంనగర్ బ్యూరో,మార్చి 17 (ప్రజాజ్యోతి ) : కొత్తగా బాధ్యతలు స్వీకరించిన టీజీఎన్పీడీసీఎల్ కరీంనగర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్. రవీందర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన ఈ భేటీలో విద్యుత్ సరఫరా, సేవల మెరుగుదల వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో విద్యుత్ శాఖ పనితీరుపై సంక్షిప్తంగా వివరణ ఇచ్చినట్లు తెలిసింది.ఈ సమావేశంలో డి.టెక్నికల్ ఉపేందర్, డీఈ (ఆపరేషన్-టౌన్) రాజ్యం, ఎస్ఏఓ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం ఎఫెక్ట్..

## గ్యాస్ సిలిండర్ బంగారం



కొరత పేరు చెప్పి... కష్టమర్లను కష్టాల్లోకి నెడుతున్న దళారులు

బ్లాక్‌లో గ్యాస్ సిలిండర్లు... వినియోగదారులపై భారం

అధికారుల నిర్లక్ష్యం... బ్లాక్ మార్కెట్‌కు లాభం

కరీంనగర్ క్రైం,మార్చి 17,ప్రజాజ్యోతి : అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో దాని ప్రభావం ఇప్పుడు సాధారణ ప్రజల దైనందిన జీవితాలపై కూడా స్పష్టంగా కనిపిస్తోంది.ముఖ్యంగా గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై తీవ్ర అనిశ్చితి నెలకొనడంతో ప్రజల్లో ఆందోళన వాతావరణం ఏర్పడింది."ముందు ముందు గ్యాస్ దొరకదేమో", "ధరలు మరింత పెరిగిపోతాయేమో" అన్న భయాలతో వినియోగదారులు అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవడానికి, కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ డిమాండ్ ఒక్కసారిగా పెరగడంతో సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పెరిగింది. ఇదే పరిస్థితిని కొంతమంది దళారులు, అక్రమ వ్యాపారులు తమ లాభాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ నిర్ణయించిన ధరకు అందాల్సిన గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో రూ.1400 నుంచి రూ.1500 వరకు విక్రయించబడుతోంది.



2లో



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో

# వేగం పెంచాలి

- గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈ పీఆర్, హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి - 17( ప్రజాజ్యోతి) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సమాఖ్య, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, టాయిలెట్ల నిర్మాణాలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈ పీఆర్, హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.



2లో



## వాలభాపూర్ కార్యదర్శిపై

# గ్రామస్తుల తీవ్ర ఆరోపణలు

వీణవంక, మార్చ్ 17, ( ప్రజాజ్యోతి ) : కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వాలభాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఆరోపణలు మరింత చర్చనీయాంశంగా మారాయి. మోటేషన్ పర్మిషన్‌లలో అవకతవకలు జరిగాయంటూ గ్రామానికి చెందిన ఓ సాధారణ వ్యక్తి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణకు దిగారు.ఈ నేపథ్యంలో మంగళవారం అధికారులు గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించాగా , కార్యదర్శికి అకస్మాత్తుగా గుండెనొప్పి వచ్చినట్లు సమాచారం. వెంటనే ఆయనను కరీంనగర్ ఆసుపత్రికి తరలించడం జరిగింది అని ప్రచారం . ఈ పరిణామం గ్రామంలో అనేక అనుమానాలకు తావిచ్చింది.

2లో

- నేను బ్రతికే ఉన్న అయ్యా:
- వృద్ధురాలు ఆవేదన...

## బ్రతికుండగానే వృద్ధురాలును

# చంపేసిన అధికారులు..

కోనరావుపేట, మార్చి.17(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన మాదాసు నర్సవ్వ అనే వృద్ధురాలి పరిస్థితి అధికారులబాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. బ్రతికుండగానే ఆమెను రికార్డుల్లో మరణించినట్లు నమోదు చేయడంతో గత మూడేళ్లుగా ఆమెకు రావాల్సిన పింఛన్ నిలిచిపోయింది.తన గోడును వెళ్లబోసుకుంటూ బాధితురాలు అధికారులకు పలు మార్లు మొరపెట్టుకున్న పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం.



2లో

## గ్రామ సభల్లో బాలల హక్కులపై

# అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, మార్చి 17 (ప్రజాజ్యోతి ) బాలల హక్కుల పరిరక్షణపై గ్రామ సభల్లో ప్రజలందరికీ విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. జాతీయ బాలల పరిరక్షణ కమిషన్ సూచన మేరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, ఉపాధ్యాయులకు బాలల హక్కుల పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లోనూ నిర్వహించే గ్రామ సభల్లో బాలల హక్కులపై అవగాహన కల్పించాలని అన్నారు.

2లో

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి



మొదటి పేజీ తరువాయి

తుది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఈ నెల ఆఖరున మెగా గృహ ప్రవేశ కార్యక్రమానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. వడ్రంగి, ప్లంబర్, మేస్త్రీ ఇతర ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన బడ్జెట్ లోనే ఇండ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, ఆయా మండలాల్లో గుడిసె ల్లో ఉంటున్న వారి వివరాలు సేకరించాలని, వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. హౌసింగ్, మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయమై జడ్పీ డిప్యూటీ సీఈవో, హౌసింగ్. ఇతర అధికారులను కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు ఇండ్లను పూర్తి చేయించాలని ఆదేశించారు. జిల్లాలో గ్రామ సమాఖ్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాల పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. అన్ని భవనాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా వసతులు కల్పించిన తర్వాత ప్రారంభించాలని స్పష్టం చేశారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, హౌసింగ్ డీఈ సాజిద్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, చందుర్తి మండల ప్రత్యేక అధికారి, పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రతికుండగానే వృద్ధురాలును చంపేసిన అధికారులు..

మొదటి పేజీ తరువాయి

అధికారులు రికార్డుల్లో చేసిన తప్పిదం కారణంగా ఇప్పుడు కొత్తగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుందామన్నా సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. ఆన్‌లైన్ రికార్డుల్లో అసలు ఈమె పేరే కనిపించడం లేదని, దీంతో కొత్త అప్లికేషన్ పెట్టుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది. భర్త చనిపోయి చేతిలో చిల్లిగవ్వ లేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న వృద్ధురాలిని, ప్రభుత్వ రికార్డుల సాకుతో ఇబ్బందులకు గురిచేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రికార్డులను సరి చేసి బాధితురాలిని ఆదుకోవాలని కోరుతున్నారు. నేను మీ కళ్లముందే తిరుగుతున్నాను కదా.. ఇంకెలా నిరూపించుకోవాలి? అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది. బ్రతికున్న వ్యక్తిని చనిపోయినట్లుగా రికార్డుల్లో ఎలా నమోదు చేశారో అధికారులకే ఎరుక. కలెక్టర్ గారు మరియు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని గ్రామస్తులు మరియు మేధావులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామ సభల్లో బాలల హక్కులపై అవగాహన కల్పించాలి

స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్థాయి అధికారులకు ఈ అవగాహన చాలా అవసరమని తెలిపారు. బాలల హక్కులు ఉల్లంఘిస్తే ఏ విధంగా శిక్షార్హులవుతారో వివరించాలని అన్నారు. అంగన్వాడి, ఆశ, గ్రామ కార్యదర్శి, సర్పంచులకు బాల్య వివాహాలు, బాలల హక్కుల ఉల్లంఘన, బాల పరిరక్షణ చట్టాలు వంటివి తెలియజేయాలని అన్నారు. బాధిత చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సౌకర్యాలు, బాలసదనాల గురించి అందరికీ అవగాహన అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ అధికారి పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం ఎఫెక్ట్... గ్యాస్ సిలిండర్ బంగారం

మొదటి పేజీ తరువాయి



కొన్నిచోట్ల దీనికంటే ఎక్కువ ధరకు కూడా అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా యుద్ధానికి ముందు సాధారణ పరిస్థితుల్లోనే డెలివరీ పేరుతో అదనంగా రూ. 50 నుంచి రూ. 100 వరకు వసూలు చేసిన డెలివరీ సిబ్బంది, ఇప్పుడు మరింతగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. "ఇవ్వకపోతే సిలిండర్ ఇవ్వం" అని బెదిరింపులకు కూడా దిగుతున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. అక్కడ సరఫరా ఆలస్యం అవుతుండటంతో ప్రజలు బ్లాక్ మార్కెట్‌పై ఆధారపడాల్సి వస్తోంది. కొంతమంది డీలర్లు కావాలనే నిల్వలు దాచిపెట్టి, కొరత సృష్టించి, అధిక ధరలకు అమ్ముతున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక గ్యాస్ ఏజెన్సీల వద్ద కూడా స్పష్టత లేకపోవడం గమనార్హం. సరఫరా ఎప్పుడు వస్తుందో, ఎంతమేరకు అందుబాటులో ఉంటుందో చెప్పలేకపోవడంతో వినియోగదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బ్లాక్ మార్కెట్‌పై ఎలాంటి కఠిన చర్యలు కనిపించకపోవడం, అదనపు వసూళ్లను నియంత్రించడంలో విఫలమవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సరఫరాను సక్రమంగా నిర్వహించి, అక్రమాలపై కఠినంగా వ్యవహరిస్తేనే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని వినియోగదారులు కోరుతున్నారు.

# వాలభాపూర్ కార్యదర్శిపై గ్రామస్తుల తీవ్ర ఆరోపణలు

### గ్రామస్తుల మధ్య ప్రస్తుతం రెండు వాదనలు వినిపిస్తున్నాయి:

నిజంగానే కార్యదర్శికి ఆరోగ్య సమస్య వచ్చిందా? లేక విచారణను తప్పించుకునేందుకు ఇది ఒక వ్యూహమా? నిజంగానే గుండె నొప్పి ఉంటే ఎక్కడ అడ్మిట్ అయ్యారు. ఈ అనుమానాలు మరింతగా పెరగడానికి కారణం, గతంలో కూడా ఇదే కార్యదర్శిపై ఆరోపణలు వచ్చి సస్పెన్షన్ ఎదుర్కొన్నారన్న ప్రచారం ఉండటమే. గ్రామ ప్రజలు మాత్రం ఈసారి పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. మోటేషన్ పర్మిషన్ల విషయంలో ఎవరు తప్పు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారుల విచారణ పూర్తయ్యాకే ఈ ఘటనపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అప్పటివరకు వాలభాపూర్ గ్రామంలో ఉత్కంఠ కొనసాగుతోంది.

### సర్పంచ్ అయినా గౌరవం లేదు..." దళిత మహిళ ఆవేదన

"గ్రామ ప్రజలు నాపై నమ్మకం ఉంచి సర్పంచ్‌గా ఎన్నుకున్నారు... కానీ నాకు మాత్రం ఆ గౌరవం ఎక్కడా కనిపించడం లేదు" అంటూ దళిత మహిళ సర్పంచ్ శ్రీమతి కుమార్ తన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్, కార్యదర్శి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, "నా అభిప్రాయాన్ని పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారు. సర్పంచ్‌గా ఉన్నా... నాకు విలువ ఇవ్వడం లేదు. చిన్నచూపు చూస్తున్నారు" అని బాధ వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి పనుల్లో తనను పూర్తిగా పక్కనబెట్టి వ్యవహరిస్తున్నారని, అధికార బాధ్యతలు ఉన్నప్పటికీ గౌరవం లేకుండా ఉండటం తనకు ఎంతో బాధ కలిగిస్తోందని అన్నారు. "నన్ను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పనిచేయాలనుకుంటున్నా... సహకారం లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి" అని ఆమె తెలిపారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, సర్పంచ్ హోదాకు తగిన గౌరవం, అధికారాలు కల్పించాలని ఆమె కోరారు.

### సర్పంచ్‌కు సహాయకుడే ఉపసర్పంచ్..

గ్రామపంచాయతీ వ్యవస్థలో సర్పంచ్ తర్వాత కీలక స్థానంగా భావించే ఉపసర్పంచ్ పదవిపై గ్రామాల్లో అనేక అపోహలు నెలకొన్నాయి. ఉపసర్పంచ్‌కు అధిక అధికారాలు, ప్రత్యేక నిధులు ఉంటాయని కొందరు భావిస్తుండగా, వాస్తవానికి ఆయన పాత్ర సహాయక స్థాయిలోనే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గ్రామపాలనలో ఉపసర్పంచ్ ప్రధానంగా సర్పంచ్‌కు తోడ్పడే బాధ్యతలు నిర్వహిస్తాడు. సర్పంచ్ గైర్హాజరైనప్పుడు మాత్రమే సమావేశాలు నిర్వహించడం, నిర్ణయాలు తీసుకోవడం వంటి పూర్తి అధికారాలు ఆయనకు వర్తిస్తాయి. కానీ సర్పంచ్ ఉన్నప్పుడు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అధికారం పరిమితంగానే ఉంటుంది. నిధుల విషయంలో కూడా స్పష్టత అవసరం. ఉపసర్పంచ్‌కు ప్రత్యేకంగా వేరు నిధులు కేటాయించబడవు. గ్రామపంచాయతీకి వచ్చే నిధులు మొత్తం పంచాయతీ పేరిటే ఉంటాయి. వాటి వినియోగం సర్పంచ్, సభ్యులతో కలిసి సమిష్టిగా నిర్ణయించాల్సి ఉంటుంది. గ్రామ అభివృద్ధిలో ఉపసర్పంచ్ పాత్రను తక్కువగా అంచనా వేయలేము.





గ్రామ సమస్యలను గుర్తించడం, ప్రజల సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడం, అభివృద్ధి పనులను పర్యవేక్షించడం వంటి బాధ్యతలు కీలకమైనవే. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా వ్యవహరించడం కూడా ఉపసర్పంచ్ ముఖ్య కర్తవ్యం. అయితే, అధికారాలపై అవగాహన లోపం వల్ల కొన్ని గ్రామాల్లో సర్పంచ్–ఉపసర్పంచ్ మధ్య విభేదాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీ వ్యవస్థ సక్రమంగా నడవాలంటే ఇద్దరూ పరస్పర సహకారంతో పనిచేయడం అత్యవసరం. మొత్తానికి, ఉపసర్పంచ్ పదవి అధికారాల కంటే బాధ్యతలతో కూడినది. సర్పంచ్‌కు సహాయకుడిగా సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది.

### హౌసింగ్ మోటేషన్ వ్యవహారంపై అధికారుల స్పందన

వీణవంక మండలం వాలభాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో హౌసింగ్ మోటేషన్ వ్యవహారంపై అధికారుల విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన సామాన్య వ్యక్తి బావు రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎల్పీవో శ్రీనివాస్, ఎంపీవో సురేందర్ మంగళవారం గ్రామానికి చేరుకుని ప్రత్యక్షంగా పరిశీలన నిర్వహించారు. విచారణలో భాగంగా కొన్ని మోటేషన్లను పరిశీలించిన అధికారులు కీలక వ్యాఖ్యలు చేశారు. తండ్రి జీవించి ఉన్న సమయంలో ఆస్తిని గ్రామపంచాయతీ రికార్డుల్లో మోటేషన్ చేయడం సరికాదని, అటువంటి సందర్భాల్లో రిజిస్ట్రేషన్ మాత్రమే చేసుకోవాలని సూచించారు. అలాగే, ఇతరుల వద్ద నుంచి కొనుగోలు చేసిన పాత, చిదిలావస్థలో ఉన్న ఇళ్ల నంబర్లను కొత్త యజమానికి హౌసింగ్ మోటేషన్ చేయడానికి గ్రామపంచాయతీకి అధికారాలు లేవని స్పష్టం చేశారు. కొత్త ఇళ్ల నిర్మాణాలకు ఇచ్చిన అనుమతులపైనా అధికారులు పరిశీలన జరిపారు. ఈ మొత్తం అంశంపై పూర్తి స్థాయి విచారణ చేసి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని తెలిపారు. గ్రామంలో హౌసింగ్ మోటేషన్ విధానంపై వచ్చిన ఫిర్యాదులు తీవ్రతరంగా మారుతున్న నేపథ్యంలో ఈ విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది.



## 6గ్యారంటీలఅమలులో,ప్రభుత్వం,వైఫల్యం,తహసిల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి

**వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని వేములవాడ పట్టణ బీజేపీ నాయకులు విమర్శించారు. మంగళవారం గ్యారంటీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు అందించాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు



అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్లు కొండ్లెపు ముత్యం, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్,రేగుల శ్రీకాంత్, బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజం రేగుల రాజ్ కుమార్, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, వివేక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ చవితిలో నిండు అసెంబ్లీలో వందేమాతరం గీతాన్ని అవమానించి బహిష్కరించి

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ చోరీ



**తిమ్మాపూర్ మార్చి 17 ( ప్రజాజ్యోతి ) :**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ చోరీ జరిగింది. స్వామివారి కిరీటం, అమ్మవారి నగలు, ఇతర ఆభరణాలు కనిపించకపోవడంతో ఆలయ కమిటీకి, పోలీసులకు సమాచారం అందించారు. దాదాపు ఆభరణాల విలువ రూ.10 లక్షల పైనే ఉంటుందని పండితులు తెలిపారు. ఆలయ దర్వాజా వద్ద గునపం, వాటర్ బాటిల్ పెట్టుకొని తీరిగ్గా దొంగతనం చేసినట్టు ఆనవాళ్లు ఉన్నాయి. ఎల్ఎండి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం విభాగాలకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## నూతన రైతు భరోసా దరఖాస్తులకు ఆహ్వానం

- వివరాలు వెల్లడించిన మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్

**రామగిరి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :**

రామగిరి మండలంలోని రైతులకు రైతు భరోసా పథకానికి సంబంధించి కీలక సమాచారం వెల్లడైంది. మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, 2026 ఫిబ్రవరి 28 వరకు భూభారతి ద్వారా కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకం ప్రయోజనాల కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అర్హులైన రైతులు త్వరితగతిన తమ దరఖాస్తులను సమర్పించాలని అధికారులు సూచిస్తున్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో రైతులు కొన్ని ముఖ్యమైన పత్రాలను జతచేయాల్సి ఉంటుంది. అందులో రైతు భరోసా దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని



సూచించారు. అదేవిధంగా, ఇప్పటికే రైతు భరోసా పథకంలో నమోదు అయిన రైతులు తమ బ్యాంకు ఖాతాను మార్చుకోవాలనుకుంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని

## వేములవాడలో భక్తుల రద్దీ



- బద్దిపోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి మరియు శ్రీ బద్దిపోచమ్మ ఆలయాలను సోమవారం భక్తులు దర్శించుకున్నారు. మంగళవారం శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించడం, కల్లు బెల్లం శాఖ పట్నాలు వేయడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది.భక్తులు అమ్మవారిని దర్శించుకుని వివిధ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆలయాలకు భారీగా భక్తులు తరలివస్తున్నారు.వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పారిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే కూల్ వాటర్ బబుల్స్ ద్వారా తాగునీరు అందుబాటులో ఉంచి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తున్నారు.

## వేములవాడఫైర్,స్టేషన్,ఆఫీసర్స్ఆధ్వర్యంలోవిద్యార్థులకు అగ్నిప్రమాదాలపైనఅవగాహన కార్యక్రమం

**వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.**
99 రోజుల ప్రజాపాలనలో భాగంగా వేములవాడ ఫైర్ స్టేషన్ ఇన్చార్జి, ఫైర్ ఆఫీసర్ సిహెచ్ శంకర్ ఆధ్వర్యంలో వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫైర్ సేఫ్టీ ఆఫీసర్స్ అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మనం తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాలు



జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ సిహెచ్ శంకర్, ఎఫ్ ఎఫ్ టీ

## పెండింగ్ లో ఉన్న డిఏ బకాయిలు విడుదల చేయాలి

**చొప్పదండి ,మార్చి 17 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల విద్యా వనరుల కేంద్రం లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డి టి ఎఫ్)సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని విద్యారంగ సమస్యలపై మాట్లాడారు. పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించే దశగా డీఎస్సీ నిర్వహించాలని, అర్హత గల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్ మాట్లాడుతూ, పదవీ విరమణ వయస్సు పెంపు విషయం పత్రికల్లో ప్రచారం కావడంతో ప్రభుత్వం పదవి విరమణ వయసు పెంపు విషయం విరమించుకోవాలని కోరారు. రాష్ట్ర పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ దామెర యేసు రెడ్డి మాట్లాడుతూ, సంఘ బలోపేతానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, సంఘ నిర్మాణానికి అంకితభవంతో పనిచేయాలని అప్పుడే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అనంతరం డిటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ కనుగంటి రాజమౌళి పాల్గొనగా, ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిలర్, జోనల్ కన్వీనర్ సముద్రాల అంజయ్య వ్యవహరించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రం శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉత్కం వేణుగోపాల్ ,ఉపాధ్యక్షులుగా ఒప్పుల కరుణాకర్, గట్టు జయ, కార్యదర్శులుగా సంకనభట్ల సురేందర్, జీ .వీరేశం, ఏ. హరిలీల, జిల్లా కౌన్సిలర్ గా వైద్యుల రాజిరెడ్డి, కనిగంటి రాజమౌళి, సముద్రాల అంజయ్య, ఎండి షరీఫ్, శ్రీకాంత్, గౌడ వెంకటస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా కొండ రవి, ఆడిట్ కమిటీ సభ్యులుగా రాజకుమార్, యశోద ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సముద్రాల అంజయ్య తెలిపారు.

## పాడి పశువుల ఆరోగ్యమే రైతుల స్థితికి మూలం

**రామగిరి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :**



పాడి పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థిక స్థితికి మూలమని పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పన్నూర్ గ్రామంలో నిర్వహించిన గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పాడి పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ మండల అధికారి డా. కళ్యాణి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆవులు, గేదెలకు ఉచితంగా టీకాలు వేశారు. టీకాల అవసరాన్ని పశువైద్య సిబ్బంది రైతులకు వివరించి, వ్యాధుల నివారణలో వాటి ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ, పశువులను రోగాల నుంచి కాపాడుకోవడం రైతుల బాధ్యత అని, ప్రతి ఒక్కరూ టీకాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామంలోని పశువులన్నింటికీ టీకాలు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ నారాయణ, గోపాలమిత్రలు కె. కుమార్, ఎం. శ్రీనివాస్, పాటు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**ముగ్గురు అరెస్ట్,మూడు వాహనాల సీజ్**

**కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి**




**కరీంనగర్ క్రైం,మార్చి 17,ప్రజాజ్యోతి:** అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని,కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నిర్వహించిన విస్తృత పెట్రోలింగ్‌లో మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించి సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే... సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బొంకూరి నరేష్ అనుమతులు లేకుండా ఇ-ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు. అదే విధంగా రేకుర్తి గ్రామానికి చెందిన పర్వతం శ్రీకాంత్, వాహన యజమాని నూనె సారయ్య గూడ్స్ క్యారియర్ వాహనంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా మొగ్దుంపూర్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. మరో ఘటనలో చేగుర్తి గ్రామానికి చెందిన ఎలుకపెల్లి నవీన్ ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ మూడు ఘటనల్లో పాల్గొన్న నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, వారిని కోర్టులో హాజరుపరచినట్లు సీఐ తెలిపారు. అక్రమ రవాణాకు వినియోగించిన మూడు వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని,ప్రత్యేక టీంల పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని అన్నారు. అక్రమ ఇసుక రవాణా పర్యావరణానికి, ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు, ఇలాంటి

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



**గంభీరావుపేట మార్చి 17 (ప్రజా జ్యోతి)** గంభీరావుపేట మండలంలోని నర్మాల రైతు వేదికలో మంగళవారం రోజున వీటీఎంఏ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ( ఏడిఏ) ప్రదీప్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ , నర్మాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ సందీప్ కుమార్ పాల్గొన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ,సమావేశంలో సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం మరియు యూరియా వినియోగాన్ని తగ్గించే విధానాలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు సహజ పద్ధతులను అవలంబించాలని సూచించారు.

## పేదల పార్టీ "కాంగ్రెస్"



**ఎల్లారెడ్డిపేట మార్చి 17 (ప్రజా జ్యోతి)** మండలం లోని అక్క పెల్లి గ్రామంలో నూతనంగా కట్టిన ఇందిరమ్మల ఇను గృహప్రవేశాలు చేయించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీత శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల బడుగు బలహీన వర్గాల పార్టీ అని ఇందిరమ్మ కూడు, గుడ్డ ,గూడు అనే నినాదంతో పేద ప్రజలకు అందించాలని లక్ష్యంతో ముందుకు పోతుందని ప్రతి పేదవాడిని సొంత ఇంటి కల నెరవేరాలని లక్ష్యంతో ఇంద్రమ్మ ఇళ్లను పూర్తి చేస్తున్నామని అన్నారు. అక్క పెల్లి గ్రామంలో బత్తుల రాజమణి ఆశయ బండలింగంపల్లిలో మోత్కు సుజాత బాలచందర్ యాదవ్ ఇంద్రమ్మ నిర్మాణం పూర్తి చేసుకొని మంగళవారం గృహప్రవేశ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సహారా బేగం ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచి మాదాస్ ప్రవంతి బాబు కలిసి రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశం ప్రారంభించారు. బండలింగంపల్లి నూతన గృహాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాసు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య, ఎంపీడీవో సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్ ,పవిత్ర ా్రెడ్డి, లంకె లక్కిరెడ్డి, లంకె జనార్దన్ రెడ్డి ,అక్క పెల్లి పో రెడ్డి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లా గౌడ్ ,శ్రీనివాస్ సిరిపురం, మహేందర్, దొమ్మాటి రాజు ,ఆకారపు రాజు ,పడిగల రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**కరీంనగర్ టౌన్,మార్చి 17( ప్రజాజ్యోతి )**

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన 48 గంటల నిరవధిక దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆయన, వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత వంటి హామీలు కూడా అధికారంలోకి వచ్చిన రెండేళ్లు గడిచినా అమలు కాలేదని విమర్శించారు. జిల్లాలో ఆశా వర్కర్లు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు నెలకు రూ. 18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ఎన్‌హెచ్ఎంకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన పెండింగ్ చెల్లింపులు వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే రూ. 50 లక్షల బీమా, అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 50 వేల ఆర్థిక సహాయం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని అన్నారు. ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు ప్రకటించాలని, లక్ష్యాధారిత విధానాన్ని రద్దు చేసి రిటైర్మెంట్ సమయంలో రూ. 5 లక్షల బెనిఫిట్ ఇవ్వాలని సూచించారు. అర్హులైన ఆశా వర్కర్లను ఏఎన్ఎంలుగా నియమించాలని, ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల సాధనకు సిపిఎం అండగా ఉంటుందని, అవసరమైతే ప్రత్యక్ష పోరాటాల్లో కూడా పాల్గొంటామని మిల్కూరి వాసుదేవ రెడ్డి స్పష్టం చేశారు.

# ఇల్లందకుంటలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణ

**ఇల్లంతకుంట, మార్చి 17 (ప్రజాజ్యోతి):**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మేడం మరియు డీఎంహెచ్ఓ కరీంనగర్ ఆదేశాల మేరకు మంగళవారం ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దారా సురేష్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ దారా సురేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక పాలన కార్యక్రమం కింద స్పెషలిస్ట్ వైద్యులతో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడానికి ముందుకు రావాలని సూచించారు.



ఈ వైద్య శిబిరాన్ని ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మధుకర్ పర్యవేక్షించారు. శిబిరంలో జనరల్ మెడిసిన్, స్త్రీరోగ నిపుణులు, ఎముకలు మరియు కీళ్ల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. అదేవిధంగా ఈ శిబిరంలో మహిళలకు [illegible] పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మీనా డాక్టర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, సిస్టర్లు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## తుంగతుర్తి,ఎమ్మెల్యేను,బర్తరఫ్ చేయాలి. బీజేపీ రాష్ట్ర ఎస్. సి, మోర్చా ప్రధాన కార్యదర్శి, కుమ్మరి. శంకర్.



వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.

ఈ రోజు కరీంనగర్ పార్లమెంట్ ఆఫీస్ లో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు దళిత నాయకులు కార్పొరేటర్స్ మరియు కౌన్సిలర్స్ పాల్గొన్నారు తుంగతుర్తి ఎశ్రీఖ మందుల సామిల్ దళితుడు కాదు క్యాన్వర్టెడ్ క్రిస్టియన్ ఎమ్మెల్యేకు అనర్హుడు దళిత సమాజాన్ని మోసం చేస్తున్నాడు అని వెంటనే ఎశ్రీఖ సామిల్ ను బర్తరఫ్ చేయాలి అని ధర్నా చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కౌన్సెలర్ కుమ్మరి శంకర్ రాష్ట్ర నాయకులు రమణ రెడ్డి కౌన్సెలర్ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి.కరండ్ల మధుకర్ కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కార్పొరేటర్ సోమిడి వేణు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ జిల్లా నాయకులు సురువు వెంకట్,రాజేష్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ హక్కుల సాధనకు కట్టుబడి పనిచేస్తా: మెంగని మనోహర్

**ముస్తాబాద్, మార్చి 17 (ప్రజా జ్యోతి):**



ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ బీసీ సాధికారిత సంఘం యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నూతనంగా నియమితులైన మెంగని మనోహర్‌ను బీసీ సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకుడు శీలం స్వామి మాట్లాడుతూ, మనోహర్ తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడిగా విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూనే, బీసీల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో బీసీ సంఘాల్లో సేవలందించిన ఆయనకు ఈ బాధ్యత దక్కడం అభినందనీయమని పేర్కొన్నారు.

అనంతరం మెంగని మనోహర్ మాట్లాడుతూ, తెలంగాణ బీసీ యువతను చైతన్యపరుస్తూ ముందుకు తీసుకెళ్లే క్రమంలో తనకు ఈ బాధ్యత అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తూ, సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సుద్దాల దేవయ్య, కొమ్మెట రాజు, భూక్య మధు నాయక్, బాలయ్య, పుట్ట చంద్రయ్య, వినయ్,

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

**కరీంనగర్ బ్యూరో,మార్చి 17 ( ప్రజాజ్యోతి )**




జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీ మరమ్మతుల సమయంలో వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలిక పనులు జరిగే ప్రదేశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యసాయం అందేలా ఆసుపత్రులు సిద్ధంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 'అరైవ్–అలైవ్' పేరిట రోడ్డు భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రమాదకర మలుపులు, సిగ్నలింగ్ వ్యవస్థలపై శ్రద్ధ చూపడంతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో 24 ప్రమాదాల ప్రాధాన్య ప్రాంతాలు గుర్తించినట్లు తెలిపారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రహదారుల పక్కన పెరిగిన కొమ్మలను తొలగించడం వంటి చర్యలతో ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. నగరంలోని జంక్షన్ల వద్ద సిగ్నలింగ్, లైటింగ్, బ్లింకింగ్ బల్బుల ఏర్పాటు అవసరాన్ని ప్రస్తావించారు. జగిత్యాల రోడ్డుపై పొదలు, కొమ్మలను తొలగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్టీఏ కమిటీ సభ్యుడు పడాల రాహుల్, రోడ్లు-భవనాల శాఖ ఈఈ నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో అంగడి వేలం... రూ.55.35 లక్షలు

**జమ్మికుంట,మార్చి17( ప్రజాజ్యోతి ):**



జ వి ు మ్మ క ు ం ట వ ు ు న్స పా లి టీ ఆ ద ్వ ర ్య ం లో నిర్వహించిన బహిరంగ అంగడి వేలం రికార్డు స్థాయిలో జరిగింది. మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ పర్యవేక్షణలో జరిగిన వేలంలో పరకాల గ్రామానికి చెందిన పోరండ్ల రమేష్ రూ.55 లక్షల 35 వేలుకు అంగడిని దక్కించుకున్నాడు. గత సంవత్సరం (2025--26) ఇదే అంగడిని రూ.40 లక్షల 61 వేలుకు రమేష్ దక్కించుకున్నాడు. ఈసారి పోటాపోటీగా జరిగిన వేలంలో అధిక మొత్తంతో మళ్లీ సొంతం చేసుకున్నాడు. కార్యక్రమంలో మేనేజర్ జి.రాజిరెడ్డి, ఆర్ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనపై పూర్తి అవగాహనతో ముందుకెళ్లాలి

**కరీంనగర్ బ్యూరో, మార్చి 17( ప్రజాజ్యోతి )**



జనగణన–2027 కోసం ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు.

2027 జనగణన పై అధికారులకు కలెక్టరేట్ లోని మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఈనెల 15 నుండి చార్జ్ ఆఫీసర్లు, అదనపు ఛార్జ్ అధికారులు, జిల్లా అదనపు పు సెన్సెస్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మంగళవారం హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జన గణన కోసం సూచించిన ఆప్ రిజిస్ట్రేషన్, పనితీరు తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు వస్తుంటాయని, ఉన్నతాధికారులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకొని పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అన్నారు. టెక్నికల్ అంశాలు, నియమ నిబంధనలు స్పష్టంగా తెలుసుకోవాలని, నవీకరించిన మార్గదర్శకాలను పాటించాలని అధికారులకు సూచించారు. శిక్షణ ఇచ్చేవారు అధికారుల సందేహాలు నివృత్తి చేయాలని, ప్రతి అంశంపై క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు.

మండల చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనకు చార్జ్ అధికారులుగా నాయబ్ తహసిల్దార్లు, పట్టణ చార్జ్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, అదనపు ఛార్జ్ అధికారులుగా టౌన్ ప్లానింగ్ అధికారులు, జిల్లా అదనపు సెన్సెస్ అధికారులుగా పలువురు జిల్లా స్థాయి అధికారులు శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సిపిఓ రామ్ దత్తారెడ్డి తదితరులు ఉన్నారు.

## వికాస్,రావును,సన్మానంచేసిన,బీజేపీ,జిల్లాఅధ్యక్షులు,రెడ్డబోయిన. గోపి.



**వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.**

ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రంలో బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ శ్రీ చెన్నమనేని. వికాస్ రావు ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల స్థాయి నాయకులు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## హంసిని, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ లలో ముందస్తు ఉగాది పర్వదిన వేడుకలు

**సంస్కృతి, సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక శోభతోవెల్లివిరిసిన పాఠశాల**

**వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.**

వేములవాడ హంసిని మరియు ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ లలో మంగళవారం ముందస్తు ఉగాది పండుగను విద్యార్థులు ఘనంగా జరువుకున్నారు. ఇందులో భాగంగా రెండు స్కూళ్లను పిల్లలు పువ్వులు, ఆకులతో అందంగా అలంకరించారు. సంప్రదాయ వస్త్రధారణలో వచ్చి పిల్లలు, టీచర్లు కలిసి పచ్చడిని తయారు చేసి స్కూల్ లోని అందరికి పంచి సంతోషంగా పండగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరెస్పాండెంట్ నరాల సంతోష్ , టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సాహితీ కళ సేవాసమితి హైదరాబాద్ వారి ఉగాది పురస్కారం

**మండల విద్యాధికారికి ,వ్యాయామ ఉపాధ్యాయునికి**



**ఎల్లారెడ్డిపేట మార్చి 17 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి జి కృష్ణ హరికి ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయునికి నాగపురి దేవరాజు సింగారం విద్యారంగంలో సేవ చేసినందుకు సాహితీ కళా సేవా సమితి హైదరాబాద్ వారి నుండి ఉగాది పురస్కారం 2026 ను అందుకున్నారు .వీరి మండలంలోని ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## పత్తిపాకలో కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ధర్మారం, మార్చి 17(ప్రజా జ్యోతి న్యూస్):మండలంలోని పత్తిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు, పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన పత్తిపాక సింగల్ విండో మాజీ చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి,పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి,పత్తిపాక గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరిష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బైరి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా చింతల శ్రీనివాస్,లంక లచ్చయ్య,ప్రధాన కార్యదర్శి సౌద కాంతయ్య,సహాయ కార్యదర్శి నీలం నర్సయ్యా,కార్యదర్శి విజయగిరి లచ్చయ్య, కోశాధికారి నోముల శ్రీనివాస్ రెడ్డి కార్యవర్గ సభ్యులుగా ఆకుల మల్లయ్య,బద్దం పెద్ద నరసింహారెడ్డి,తిరుపతిరెడ్డి,కోయడ రవీందర్ గౌడ్,లక్ష్మణ్ గౌడ్,వెాదంంపల్లి లక్ష్మీరాజయ్య, చిలుక ఎల్లయ్య, జోగుల కొమురయ్య,కాట్నపల్లి అంజిరెడ్డి,అన్నేడ లచ్చిరెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఎంసి డైరెక్టర్ కోల శ్రీనివాస్,ఉప సర్పంచ్ పూసల మల్లేశం,వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య, పార్టీ యూత్ అధ్యక్షులు జిల్లాల సతీష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా లచ్చయ్య



**ధర్మారం,మార్చి17(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని నరసింహులపల్లె గ్రామంలో సర్పంచ్ ఆవుల మల్లయ్య అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కుమ్మరికుంట లచ్చయ్య,ఉపాధ్యక్షులుగా దామనపల్లి కాంతయ్య,ప్రధాన కార్యదర్శి పోలం కుమార్,ప్రధాన కార్యదర్శిగా బుర్ర ప్రశాంత్,ప్రచార కార్యదర్శిగా కోట లచ్చయ్యా కార్యవర్గ సభ్యులుగా డిటి శ్రీహరి ,కత్తెర్ల రాజయ్య,పోలం పోషాలు,దారవేణి సిలకయ్య,మారం సంజీవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ టెక్నాలజీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**కొనరావుపేట,మార్చి. 17(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామం లోని రైతు వేదికలో ఆత్మ ( అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచ్ షేక్ యాస్మిన్ పాషా అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూసార ఫలితాల ఆధారంగా రసాయన ఎరువుల వినియోగం, ఆయిల్ ఫామ్, ప్రకృతి వ్యవసాయం, కూరగాయల సాగు మీద రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులక ్నాల లక్ష్మారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మల్లారెడ్డి, మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేంద్ర ప్రసాద్, స్థానిక ఏఈఓలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## రేకుర్తి విద్యానగర్ పట్టా భూముల పై విచారణ జరిపించాలి



**కరీంనగర్ టౌన్,మార్చి 17 (ప్రజాజ్యోతి )** రేకుర్తి విద్యానగర్ ప్రాంతంలోని పట్టా భూములపై విధించిన 22ఏ నిషేధంపై సత్వర విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐక్యవేదిక కన్వీనర్ పాశం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, సభ్యులు కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలిశారు.ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం, 20వ డివిజన్ కార్పొరేటర్ పర్వతం మల్లేశం, 19వ డివిజన్ కార్పొరేటర్ సుధ గోని మాధవి కృష్ణ గౌడ్, కాంగ్రెస్ కార్పొరేటర్లు వైద్యుల అంజన్ కుమార్, మల్లికార్జున రాజేందర్, కాంతాల జగన్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే ఐక్యవేదిక సభ్యులు అందే శ్యాంసుందర్, పచ్చునూరి నరేందర్, ఆకుల కృష్ణ, భూపతి రవి, గంగారెడ్డి తదితరులు హాజరయ్యారు.కలెక్టర్‌ను కలిసే ్పొరేటర్లను సమీకరించడంలో కీలక పాత్ర పోషించిన స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగంకు ఐక్యవేదిక నేతలు ధన్యవాదాలు తెలిపారు.

## రాచర్ల తిమ్మాపూర్ లో పశువులకు గాలి కుంటూ వ్యాధికి టీకా...



**ఎల్లారెడ్డిపేట మార్చి 17 (ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం 8 గంటలకు పశు వైద్యుల ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటి వ్యాధితో శోకకుండా టీకా మరియు వ్యాక్సిన్లు అందజేశారు దీనిని గ్రామ సర్పంచి అందే సుభాష్ ఉపసర్పంచ్ దేవేందర్ పాలకవర్గం ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశుసంపద పెరగాలంటే పశువులు ఆరోగ్యంగా ఉండాలంటే టీకా వ్యాక్సిన్ ఎంతో అవసరమని రైతులకు తెలియజేశారు డాక్టర్ రేణుక వైద్య బృందము పాల్గొన్నారు

## హిందూ సమ్మేళన నిర్వహణకు కమిటీ ఏర్పాటు

**కరీంనగర్ టౌన్,మార్చి 17 (ప్రజాజ్యోతి )**

సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో హిందూ సమ్మేళనం నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి “శ్రీ యజ్ఞవరాహస్వామి హిందూ సమ్మేళన సమితి”గా నామకరణం చేశారు.

పుర ప్రముఖులు చందా సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో కమిటీ అధ్యక్షుడిగా చొల్లేటి రమేష్, కార్యదర్శిగా గాబూట్ల పవన్ కుమార్, కోశాధికారిగా గంద్ర సత్యనారాయణను ఎన్నుకున్నారు. మహిళా ప్రముఖురాలిగా బండపల్లి ఉదయను ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా విభాగ్ సహవ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళీధర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ప్రాముఖ్యత, నిర్వహణ అవసరంపై వివరించారు. చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి, మండల కార్యవాహ మాదాసు విక్రమ్, మండల వ్యవస్థాప్రముఖ్ తాడెం ఐలయ్య, శాఖ కార్యవాహ ఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్

**తిమ్మాపూర్ మార్చి 17 ( ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన గంగిపల్లి రాజయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ బాధిత కుటుంబాన్నీ పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు



సానగొండ సమ్మయ్య, సానగొండ కనకయ్య, పోతుగంటి సంపత్, సానగొండ నరసింహస్వామి, సానగొండ ఐలయ్య, అక్కపల్లి కొమురయ్య, అలువాల కనకరాజేశం, ఉప్పులేటి తిరుపతి, ఖమ్మం ఓదెలు, గంగిపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జరసాయన ఎరువులను తగ్గించి భూసారాన్ని పెంచాలి

**శంకరపట్నం:మార్చి17(ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మెట్పల్లి గ్రామంలో రైతులు పంట సాగుకు రసాయనా ఎరువులు తగ్గించి భూ సారాన్ని పెంచాలని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వరరావు రైతులకు సూచించారు మంగళవారం మెట్పల్లి గ్రామంలో రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సదస్సుకు హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేయాలని రైతులు రసాయన ఎరువులు పురుగుల మందులు వాడకంలో నేల సారవంతంగా తగ్గడం ఖర్చులు పెరగడం జరుగుతుందని ప్రకృతి



వ్యవసాయం ఓ స్థిరమైన ప్రత్యామ్నాయం తక్కువ ఖర్చుతో సారాంశాన్ని మెరుగు పరచడం పంటలకు నాణ్యత పెంపు రైతులకు జీవామృతం లాంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు ముందుకు సాగి వ్యవసాయం చేసుకొని భూసారంశాన్ని కాపాడాలని సూచించారు మెట్పల్లి చింతలపల్లి మొలంగూర్ రైతులకు కిట్టు అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొయ్యడ కుమార్ యాదవ్ ఉప సర్పంచ్ గొట్టే మధు హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి గుడాటి పల్లె ఉపసర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ రెడ్డి ఏవో వెంకటేష్ కుమార్ తిరుపతి శ్రావణి తదితరులు పాల్గొన్నారు

## వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిఐ,

**ఎండపల్లి/ వెల్గటూర్,మార్చి 17 ప్రజా జ్యోతి,**

పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను ధర్మపురి సిఐ ఎ.రాంనర్సింహారెడ్డి తనిఖీ చేశారు,పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కేసులను



త్వరితగతిన పూర్తి చేయాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడి,వారి పనితీరును సమీక్షించారు,ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మారం సమీపంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



**ధర్మారం,మార్చి17(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని కిషన్ రావుపేట గ్రామానికి చెందిన గుమ్మడి వెంకటేష్ (37) అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసి, అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన విషాదాన్ని కలిగించింది. పోలీసుల వివరాల ప్రకారం...వెంకటేష్ ఉపాధి కోసం దుబాయ్‌కు వెళ్లి అక్కడ మద్యం అలవాటుకు బానిసయ్యాడు. అనంతరం గ్రామానికి తిరిగి వచ్చినప్పటికీ తాగుడు మానకపోవడంతో పాటు అప్పులు కూడా పెరిగాయి. ఎలాంటి ఉపాధి లేకుండా మద్యంకు బానిసైపోయిన ఆయన,అప్పుల భారం ఎక్కువ కావడంతో జీవితంపై విరక్తి చెందినట్లు సమాచారం.

ఈ క్రమంలో మార్చి 16, 2025న ధర్మారం గ్రామ శివారులో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే అతడిని కరీంనగర్‌లోని ఒమేగా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## సెయింట్ జార్జ్ పాఠశాలలో

### ఘనంగా ఇఫ్తార్ విందు

**కరీంనగర్ టౌన్,మార్చి 17 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ నగరంలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఘనంగా ఇఫ్తార్ విందును నిర్వహించారు. ప్యారడైజ్ మరియు సెయింట్ జార్జ్ ముస్లిం అధ్యాపక బృందం, సిబ్బందికి విద్యాసంస్థ యాజమాన్యం ఈ విందును ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాతిమారెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఒకే కుటుంబంలా ఉండాలని, అన్ని పండుగలను కలిసి జరుపుకోవడం ద్వారా సోదరభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్షలు క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తాయని అభినందించారు. అనంతరం సామూహిక ప్రార్థనలు నిర్వహించి, అందరూ కలిసి ఇఫ్తార్ విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులకు అవార్డులు




**ముస్తాబాద్, మార్చి 17 ( ప్రజా జ్యోతి ):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళల సంక్షేమం కోసం సేవలందిస్తున్న సభ్యులను అభినందిస్తూ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, మహిళల సాధికారత కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## దళిత సంఘాలు శంకరపట్నంలో

### జేఏసీ సమావేశం



**శంకరపట్నం:మార్చి17(ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో దళిత సంఘాల జేఏసీ సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ ప్రాంత మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు రవాణా శాఖ మంత్రి మరియు మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వం పెలి సత్తన్న గారికి మరియు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి ఈ కరీంనగర్ జిల్లాలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నేరుగా మంజూరు చేయించాలి. అదేవిధంగా దళిత బంధు పథకాలు అమలు చేయాలి అదేవిధంగా సివిల్ డే రోజున ఏ ఒక్క అధికారులు కూడా సమస్యల పట్టించుకోవడం లేదు ప్రతి నెల గ్రామపంచాయతీలో నిర్వహించుకుంటూ తీర్మానాలు చేసి కలెక్టర్ పంపిస్తున్నారు ఇలాంటి కార్యక్రమాలకు అధికారులపై చర్య తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు చర్య తీసుకోవాలని డిమాండ్ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సి బిసి గృహాలకు నాణ్యత లేకుండా జిల్లా వసతి గృహాల అధికారులు దళిత బీసీ విద్యార్థుల పైన నిర్లక్ష్యం చూపుతూ వారి యొక్క పబ్బం కట్టుకుంటున్నారు వసతిగృహాల్లో విద్యార్థులేని హాస్టల్లో వృధాగా ఉంటున్నాయి వాటిని ప్రభుత్వం చర్య తీసుకొని నూతనంగా ప్రారంభించాలని రాష్ట్ర మంత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాం ఇలాంటి తీర్మానాలు రేపు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా మంత్రులు ఇన్చార్జి మరియు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు వడ్లూరి లక్ష్మణ్ గారు శ్రీధర్ బాబు గారికి తెలియజేస్తున్నాందళిత రత్న అవార్డు గ్రహీత జాతీయ సంస్కృతిక అవార్డు గ్రహీత తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ బత్తుల చంద్రమౌళి ప్రజా గాయకుడు ఉమ్మడి జిల్లా కన్వీనర్ కర్ర ప్రభాకర్

## శంకరపట్నం మండలం

### రైతులకు గమనిక



**శంకరపట్నం, మార్చి 17( ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఏవో వెంకటేష్ గారు యాసంగి రైతు భరోసా పథకం రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకాన్ని కొత్తగా పాస్ బుక్కు వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్ని గ్రామాల రైతులకు మండల వ్యవసాయ అధికారి సూచించారు ఫిబ్రవరి 28 నాటికి కొత్త పట్టాదార్ పాస్ బుక్కు ఆధార్ కార్డు బ్యాంక్ ఖాతా సంబంధిత ఏ ఈ ఓ లకు ఈనెల చివరి తేదీ 25,03,2026 లోగా ఇవ్వాలని తెలియజేశారు ఇదివరకే రైతు భరోసా వస్తున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు అని ఏవో గారు తెలియజేశారు

# ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం వైఫల్యం

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి...**

**తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు**

**కోనరావుపేట, మార్చి. 17(ప్రజాజ్యోతి)** కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చెందిందని కోనరావుపేట బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో బిజెపి నాయకుల తో కలిసి కోనరావుపేట తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని . వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇంతవరకు అమలు కాలేదని అన్నారు అలాగే యువతకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వృద్ధాప్య వితంతు లకు నాలుగు వేలు పెన్షన్లు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీలు ఇంత వరకు నెరవేర్చలేదని అలాగే మండలంలోని రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పిం చినప్పటికీ వారి సమస్యలు ఇంతవరకు పరిష్కారం కాలేదని ఆ దరఖాస్తులనీ తక్షణమే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మహిళా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, మండల నాయకులు చింతల పరశు రాములు ,జింక వెంకటి, మోతుకుమోహన్, పిల్లి వెంకటేష్ ,రవీందర్ గౌడ్, మధు, శంకర్ ,తదితరులు ఉన్నారు.



## సాయి మణికంఠ మోడ్రన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**నవోదయలో ఆరు సీట్లు సాధింపు**

**ధర్మారం,మార్చి17(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని సాయి మణికంఠ మోడ్రన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటుతూ నవోదయ విద్యాలయ ప్రవేశాలలో ఆరవ తరగతి లో ఆరు సీట్లు సాధించడం విశేషంగా నిలిచింది. పాఠశాలలో నాణ్యమైన విద్య, క్రమశిక్షణతో కూడిన బోధన అందించడంతో ఈ విజయాన్ని సాధించారని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగా ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జైన రమాదేవి,డైరెక్టర్ జైన సురేష్ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

**కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య**

**కోనరావుపేట, మార్చి. 17(ప్రజాజ్యోతి)** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, అన్నారు. మంగళవారం మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుండి నీటిని విడుదల చేశారు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆదేశాల మేరకు మల్కపేట రిజర్వాయర్ నుండి గద్దె గట్టు చెరువులోకి నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలకు నీటి సమర్థత తక్కువ భూములు పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే వెంటనే కుడి కాలువ గేట్లను ఎత్తివేయాలని అధికారులకు ఆదేశాల మేరకు వ్యవసాయ సాగుకు నీటిని విడుదల చేశామని అన్నారు. దీని ద్వారా వెంకట్రావుపేట మామిడిపల్లి కొనరావుపేట కొండాపూర్ గ్రామాలకు సాగునీరు అందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్కూరి కాశీరాం ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా, నాయకులు మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి ,మాజీ సింగిల్విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాసాల మల్లారెడ్డి, రాసా రవీందర్ రెడ్డి, మల్లేశం, రవీందర్, రైతులు పాల్గొన్నారు



## బీజేపీమునిసిపల్కౌన్సిలర్,లకుసన్మానంచేసిన ,కొండా.దేవయ్య



**వేములవాడ,మార్చ్, 17:ప్రజాజ్యోతి.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం ఈ సందర్భంగా కొండ దేవయ్య గారు మాట్లాడుతూ మొదట ఎన్నికలలో గెలిచిన అందరి కౌన్సిలర్లకి సన్మానం చేసే కార్యక్రమంలో ఈరోజు బిజెపి కౌన్సిలర్లకి సన్మానం చేయడం జరిగిందని అన్నారు గెలిచిన వారందరూ రాజన్న క్షేత్రంలో గెలవడం అదృష్టంగా భావించి మీవి వార్డులలో సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కులాలకతీతంగా సామాజిక సేవలో ముందుండే కొండ దేవయ్య గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సత్రం ప్రతినిధులు కూరగాయల మల్లేశం కూరల దేవయ్య పట్టణ బిజెపి అధ్యక్షులు రా పెల్లి శ్రీధర్ బిజెపి కౌన్సిలర్స్ కుమ్మరి శంకర్ మంగళ శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ బోనాల సాగరిక శివ రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం కోల దన్ను జవాజీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## రైతు నేస్తం కార్యక్రమం



**గంగాధర మార్చి 17: (ప్రజా జ్యోతి):** గంగాధర మండల కేంద్రంలోని బ్లాక్ ప్రాంతంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ అధికారులు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే వివిధ రకాల కషాయాల తయారీ, వాడకం గురించి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డీ.శ్రీనివాస రెడ్డి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి ఆర్.శ్రీనివాస్, గంగాధర సర్పంచ్ పడాల భాగ్య లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత..

**ముత్తారం మార్చి,17 (ప్రజా జ్యోతి)**
మండల కేంద్రంలో మంగళవారం రోజు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ముత్తారం తాసిల్దార్ కార్యాలయం దగ్గర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిరసన తెలిపి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు.. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి బిరుదు గట్టయ్య, మండల శాఖ అధ్యక్షుడు మారం శ్రీనివాస్ రెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చిందని రెండు సంవత్సరాలు అయినా కూడా కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం విడ్డూరంగా ఉందనీ మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500/- ఇస్తామని ఇవ్వకపోవడం బాధాకరం చాలామంది భర్తలు చనిపోయి వితంతువుగా భర్తలు విడాకుల ఇంటి మీద ఒంటరి మహిళలుగా మరి కొందరు వృద్ధులుగా మారి సంవత్సరాలు గడుస్తున్న వారికి పెన్షన్ మంజూరు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. అధికారంలోకి రాగానే వృద్ధాప్య పెన్షన్లు 4000, వికలాంగులకు 6000 చేస్తామని హామీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి లో తులం బంగారం, లాంటి అనేకమైన హామీలు అధికారం కోసం ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా



విఫలమైందని ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయబడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూగ మల్లేష్, అయిత రమేష్, దాసరి ప్రశాంత్, బిరియాని శ్రీనివాస్ ఆకోజు నవీన్ చారి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఇండ్ల మీదుగా వెళ్లిన వైర్లను తొలగించిన కరెంటు సిబ్బంది

**గొల్లపెల్లి మార్చి 17 ప్రజాజ్యోతి**
గొల్లపెల్లి మండల్ నందిపల్లి గ్రామంలో ఇండ్ల మీదుగా వున్నా ప్రమాదకరంగా వెళ్లిన విద్యుత్ వైర్లను కరెంటు శాఖ సిబ్బంది తొలగించారు. ఈ వైర్లు



ప్రజలకు ఎప్పుడైనా ప్రమాదం కలిగించే అవకాశం ఉండడంతో గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేయగా పనికాకపోగా నందిపల్లె ప్రజలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు చెప్పగా వెంటనే అధికారులకు ఫోన్ చేసి ఎస్టిమేషన్ ఎంత అవుతుంది అని అధికార్లను అడుగగా అందదా తొమ్మిది లక్షలు అవుతుందని అధికారులు తెలుపగా సానుకూలంగా స్పందించిన మంత్రి వైర్లు ఇండ్ల మీదికెల్లి తీసి వేయాలని అధికార్లకు చెప్పాడం జరిగింది అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టారు
విద్యుత్ సిబ్బంది ప్రత్యేకంగా వచ్చి ఇండ్లపై నుంచి వెళ్లిన వైర్లను సురక్షితంగా మార్చి ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కరెంటు శాఖ అధికారులకు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఈర్నాల విజయ రాజేశ్వర్ ఉప సర్పంచ్ ఎక్కలదేవి గంగయ్య మరియు కరెంటు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఏసీ సుదర్శన్ డిఈ గంగారాం ఏడిఈ మహేందర్ ఏఈ రాకేష్ లైన్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు అసిస్టెంట్ లైన్మెన్ మారుతి గ్రామపంచాయతీ సెక్రటరీ బి మహేష్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి :ఏవో జ్యోతి

**కోడిమ్యాల, మార్చి 17,(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా అందించే 'రైతు భరోసా' పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కొడిమ్యాల మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి తెలిపారు.
ఫిబ్రవరి 28 వరకు కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు, ఇప్పటివరకు రైతు భరోసా పొందని వారు, బ్యాంక్ వివరాలు నమోదు చేయని వారు రైతు వేదికలో వ్యవసాయ విస్తరణాధికారి లేదా వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం నకలు, మొబైల్ నంబర్ వివరాలు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు మార్చి 25 వరకు గడువు ఉందని పేర్కొన్నారు.

## నలుగురు బెల్ట్ షాప్ నిర్వహకులను. తహసిల్దార్ ముందు. బైండోవర్.



**ఎక్సైజ్ .ఎస్ఐ .చిరంజీవి.**
కాల్వ శ్రీరాంపూర్ మార్చి 17 (ప్రజా జ్యోతి)
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన. పెద్దంపేట్. గంగారం. జాఫర్ఖాన్ పెట్. గ్రామాల్లో గల. నలుగురు బెల్టు షాప్ నిర్వాహకులను తహసిల్దార్ పుల్లూరు జగదీశ్వర్ రావు. ముందు. ఎక్సైజ్ ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో. మంగళవారం రోజున .బైండోవర్ వారు. చేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ స్పోర్ట్స్ జిల్లా అధికారి. మాధవి. హెడ్ కానిస్టేబుల్ తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

**కొడిమ్యాల, మార్చి17,(ప్రజాజ్యోతి):**
రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి, ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ అన్నారు. మండలంలోని కొడిమ్యాల, పూడూర్,తిర్మలాపూర్ రైతు వేదికల్లో మంగళవారం జరిగిన రైతునేస్తం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.
ఈ సందర్భంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం గురించి రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని ఆయన సూచించారు.
ట్రైకోడెర్మా వీరిడే, పి.ఎస్.బి వంటి జీవ ఎరువుల వాడకంతో నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చన్నారు. ఈ పథకంలో భాగంగా రైతులకు ఫార్మర్ కిట్లు, భూసార పరీక్షల నివేదికలను పంపిణీ చేశారు.
వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం గౌరాపూర్ గ్రామంలో వరి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి, ఏఈవోలు రాజేష్, గ్రీష్మ, తేజస్విని, సర్పంచ్ కదారి మల్లేశం, ఉపసర్పంచ్‌లు సంతోష్, నర్సయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.



### నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతల స్వీకరణ



**కొడిమ్యాల, మార్చి17,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా పి.గోపాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.కరీంనగర్ జిల్లా గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్ గా విధులు నిర్వర్తించిన ఆయన ప్రమోషన్ లో భాగంగా ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ బాధ్యులు ఆంజనేయరావు, మహేంద్ర కుమార్, సత్యనారాంజనేయ, శశిధర్ శర్మ, శివరామకృష్ణ, జగిత్యాల లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. వేణు, అధ్యాపకులు జయపాల్, ప్రమోద్, బాలకృష్ణ, జయశీల, అనిల్ కుమార్, తిరుపతి, నర్సయ్య, సుమన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వికాస్‌రావుకు ఘన సన్మానం



**కథలాపూర్, మార్చి 17(ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన వికాస్‌రావును కథలాపూర్ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేములవాడలో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. వికాస్‌రావ్ నియామకం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బద్రి సత్యం, పిడుగు ఆనంద్, నరేడ్ల రవి, నాయకులు కథలాపూర్ మహేష్, బొమ్మ మధు, ప్రతాప్, రవి, మహేష్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

### ఏటూరి ఆంజనేయ చార్యకు 'విశిష్ట తెలంగాణ అర్చక పురోహిత' పురస్కారం...



**జగిత్యాల రూరల్, మార్చి17,(ప్రజాజ్యోతి):** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని భాగ్యనగర అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో ఘనంగా పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ఈ వేడుకల్లో జగిత్యాల జిల్లా, తాటిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పండితులు ఏటూరి ఆంజనేయ చార్య కు 'విశిష్ట తెలంగాణ అర్చక పురోహిత' అవార్డుతో సత్కరించారు.ఆధ్యాత్మిక రంగంలో, పౌరోహిత్య ధర్మ నిర్వహణలో ఆంజనేయ చార్య అందిస్తున్న నిరుపమాన సేవలను గుర్తించి సంఘం సభ్యులు వారిని ఈ ఉత్తమ అర్చక పురోహిత పురస్కారానికి ఎంపిక చేశారు. సభలో పెద్దల సమక్షంలో వారికి శాలువా కప్పి, జ్ఞాపికతో ఘనంగా సన్మానం నిర్వహించారు.

## ప్రైమరీ పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీలు



**కథలాపూర్, మార్చి 17(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ఇప్పపెల్లి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీలను అంబారిపేట కాంప్లెక్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో తాండ్రియాల, అంబారిపేట, తూర్తి ప్రైమరీ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాధారణ జ్ఞానం, సైన్స్, గణితం, చరిత్ర, క్రీడలు తదితర అంశాలపై విద్యార్థుల మెదడు పదును పరీక్షించారు. పోటీలో మొదటి విజేత తాండ్రియాల, రెండవ విజేత అంబారిపేట, మూడవ విజేతగా తూర్తి, తాండ్రియాల ప్రైమరీ పాఠశాల విద్యార్థులు నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ సంభ నవీన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్న వయస్సులో విద్యార్థుల ప్రతిభ వెలికితీతకు క్విజ్ పోటీలు వేదికగా నిలిచిందని పోటీల ద్వారా విద్యార్థుల్లో పోటీ భావన, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తుందని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఇలాంటి పోటీలు విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ గుండుమల్లన్న స్వామి ఉత్సవాలు

**గొల్లపెల్లి మార్చి17 ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని తిరుమలాపురం (పిడి) గ్రామంలో గల స్వయంభు శ్రీ గుండు మల్లన్న స్వామి వారి ఉగాది ఉత్సాహాలు ఆలయంలో బుధవారం నుండి జరుగు జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడును ఈనెల 18న బుధవారం నుండి 20న శుక్రవారం వరకు మూడు రోజులపాటు జరుగు జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు మొదటి రోజు ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఉత్సవ మూర్తులతో శోభయాత్ర మధ్యాహ్నం ఎడ్లబండ్ల పోటీలు పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూపాయలు 21.116 రెండవ బహుమతిగా రూ.11.116 మూడవ బహుమతిగా రూ.6.116 బహుమతులు గెలపొందినవరికి దాతలు అందజేసేస్తారని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు 19న ఉదయం స్వామివారి గోదావరి స్నానం పచ్చని పందిరి ప్రత్యేక పూజలు సాయంత్రం ఎడ్లబండ్ల శోభయాత్ర సాయంత్రం ఒగ్గు కథ కాలక్షేపం 20న ప్రత్యేక పూజలు శ్రీ గుండుమలన్న స్వామి వారి పట్నాలు బోనాలు మధ్యాహ్నం మహా అన్నప్రాసన సాయంత్రం అగ్ని గుండాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగును ఈ సందర్భంగా మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ అధ్యక్షులు ఉస్కెమల్ల లచ్చయ్య ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తెలిపారు

## నేనింకా కాంగ్రెస్ లోనే ఉన్నా!

### సంజయ్ తో కలిసి పనిచేయడానికి అతడు ఏ పార్టీ లో వున్నాడు..



జగిత్యాల ప్రతినిధి,మార్చి17,(ప్రజాజ్యోతి) "కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి , జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లడుతూ.. తనతో కలిసి పనిచేయాలంటూ సంజయ్ చేసిన వ్యాఖ్యలను జీవన్ రెడ్డి తప్పుబట్టారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తనతో కలిసి పనిచేయాలని సంజయ్ నాకు ఆఫర్ ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. అసలు ఆయనది ఏ పార్టీ అని.. స్పీకర్ ఏమో ఆయన బీఆర్ఎస్‌లో ఉన్నారని అం కలిసి పనిచేద్దాం అంటున్నారని, అసలు నాకు ఆఫర్ ఇవ్వడానికి అసలు సంజయ్ ఎవరని ప్రశ్నించారు. తాను పార్టీ మారాలని ఆలోచించేందుకు కారణం ఎమ్మెల్యే సంజయ్ అని తెలిపారు.